మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట

# రెండు రోజులు..
# 63 కేసులు

- 95 డొమెస్టిక్ సిలిండర్లు స్వాధీనం
- వాణిజ్య, వ్యాపార కేంద్రాల్లో అక్రమంగా వినియోగం
- ఆందోళనలో ప్రజలు
- బ్లాక్‌లో రూ. 2 వేలకు పైగా విక్రయిస్తున్న దళారులు
- డిస్ట్రిక్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు
- జిల్లాలో గ్యాస్ కొరతలేదు : కలెక్టర్ ఖుష్బూ గుప్తా


తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న సిలిండర్లు


కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 14 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను గ్యాస్ కొరత వేధిస్తున్నది. డొమెస్టిక్ సిలిండర్ల కొడతతో సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇదే అదునుగా భావించిన గ్యాస్ ఏజెన్సీలు దళారులు బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తూసొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కో సిలిండర్ ధర రూపాయలు రెండు వేల వరకు విక్రయిస్తూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని రెస్టారెంట్లు , బార్లు, వివిధ వ్యాపారసముదాయాల్లో హోటల్లో తనిఖీలు నిర్వహించి రెండు రోజుల్లో తనికీలు నిర్వహించి 63కేసులు నమోదు చేసి 95 డొమెస్టిక్ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. వ్యాపార సముదారులు సగం కంటే ఎక్కువగానే డొమెస్టిక్ సిలిండర్లు వినియోగిస్తున్నారని, తనిఖీలు నిమ్మరంగా చేపట్టి స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నారు.

**కొనసాగుతున్న తనిఖీలు:** జిల్లాలో శనివారం మహబూబ్‌నగర్ పట్టణం, జడ్చర్ల, దేవరకద్ర పట్టణాల్లో పౌర సరఫరాల డిటి.లు, అధికారులు, పోలీస్ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన 4 టీమ్‌లు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో వాణిజ్య పరంగా వినియోగిస్తున్న 41 డొమెస్టిక్ సిలిండర్ లను స్వాధీనం చేసుకుని 32 కేసులు నమోదు చేసినట్లు పౌర సరఫరాలశాఖ అధికారులు వెల్లడించారు. శుక్రవారం సైతం పౌర సరఫరాల శాఖ అధికారులు శుక్రవారం మహబూబ్‌నగర్, జడ్చర్ల, భూత్పూర్‌లలో రెస్టారెంట్ , హోటళ్లలో తనిఖీలు చేసి గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్‌లు వాణిజ్య అవసరాలకు వాడుతున్నందున 31 6 ఏ కేసులు నమోదు చేసి 54 సిలిండర్ లు స్వాధీనం చేసుకున్నారు.

**బ్లాక్ లో విక్రయిస్తే కఠిన చర్యలు : కలెక్టర్**

జిల్లాలో గృహ అవసరాలకు ఎల్.పి.జి.గ్యాస్ కొరత లేదని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ వెబెక్స్ సమావేశం ద్వారా డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. మానిటరింగ్ కమిటీ ఏర్పాటు..జిల్లాలో గ్యాస్ సరఫరాపై సమీక్షించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అధికారులుడిస్టిక్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కన్వీనర్‌గా, జిల్లా ఎస్.పి., రెవెన్యూ అదనపు కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి, జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారి, ఎస్‌సి., ఎస్‌టి., బిసి., సంక్షేమ శాఖ అధికారులు, ఆయిల్ కంపెనీల ఆర్.ఎం.లు, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి సభ్యులుగా కమిటీ ఏర్పాటు చేశారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే –మిగతా4లో..

# ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం చేసే రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు

- రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి
- పెండింగ్ కేసులపై వేగవంతమైన దర్యాప్తు చేయాలి
- వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి
- సిఎంఆర్ పడ్డీ పెండింగ్ కేసులపై ఎస్పీ సమీక్ష


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

**వనపర్తి క్రైమ్, మార్చి 14 ప్రభాతవార్త:** రైతులు కష్టపడి పండించిన ధాన్యం ప్రభుత్వం రైస్ మిల్లులకు అప్పగించిన తరువాత దానిపై ఏవిధమైన అక్రమాలు, నిరక్ష్యం లేదా దుర్వినియోగం జరిగిన తీవ్రంగా పరిగణిస్తామని జిల్లా ఎస్పీ సునితరెడ్డి అన్నారు. శనివారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో వనపర్తి జిల్లా ఎస్పీ జిల్లా పరిధిలోని సిఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) పడ్డీ పెండింగ్ కేసులపై పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న సిఎంఆర్ పడ్డీ కేసులను వేగవంతంగా విచారించి త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ విధానాలను ఉల్లంఘిస్తూ రైతుల ధాన్యాన్ని దుర్వినియోగం చేసే రైస్ మిల్లులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారిచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రైతుల నుండి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు దుర్వినియోగం చేయడం, నిల్వలు దాచిపెట్టడం లేదా ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని ఇవ్వకుండా ఆలస్యం చేయడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తున్నామని రైతులు కష్టపడి పండించిన ధాన్యం ప్రభుత్వానికి అప్పగించబడిన తర్వాత దానిని దుర్వినియోగం చేయడం లేదా నిల్వలు దాచిపెట్టడం వంటి చర్యలు చాలా తీవ్రమైన నేరాలు. ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేసే రైస్ మిల్లర్లపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి వెనుకంజ ఉండదు. నిబంధనలు ఉల్లంఘించే వారికపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు. ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ సమయానికి బియ్యం అప్పగించడం రైస్ మిల్లుల బాధ్యత. నిబంధనలు ఉల్లంఘిస్తూ రైతుల ధాన్యాన్ని దుర్వినియోగం చేసే వారికి చట్టం ముందు తప్పించుకునే అవకాశం ఉండదని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బీ డిఎస్పీ, బాలాజీ, వనపర్తి సీఐ, రత్నం, కొత్తకోట సీఐ, రాంబాబు, జిల్లాలోని ఎస్సైలు తదితరులు ఉన్నారు.

# కళ్యాణం కమనీయం

**గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడి వివాహానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు**


వధువు వరులను ఆశీర్వదిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**గద్వాల మార్చి 14,ప్రభాతవార్త :** గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడు సాయి సాకేత్ రెడ్డి, ఐశ్వర్యల వివాహ మహోత్సవం సందర్భంగా శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు వివాహానికి హాజరై వదువువరులను ఆశీర్వదించారు. ముఖ్యమంత్రిపర్యటన నేపథ్యంలో శనివారం ఉదయం నుంచే హెలిపాడ్ నుంచి కళ్యాణ వేదిక వద్దకు చేరుకునే మార్గంలో పటిష్ట పోలీసు బందోబస్తును నియమించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. శనివారం మధ్యాహ్నం ఒంటి గంటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హెలిక్యాప్టర్లో గద్వాలకు చేరుకున్నారు. కలెక్టరేట్ సమీపంలో ఉన్న హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రికి జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, పలువురు ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పుష్పగుచ్చాలు, మొక్కలు అందజేసి, శాలువాలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఐజ రహదారిలో ఉన్న వివాహ వేదిక వద్దకు పటిష్ట పోలీస్ బందోబస్తు నడుమ ముఖ్యమంత్రి రోడ్డు మార్గంలో చేరుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కళ్యాణ వేదిక వద్దకు చేరుకోగానే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, పలువురు నాయకులు సాదరంగా స్వాగతం పలికారు. ఇంటిలిజెన్సీ అధికారులు, పోలీస్ బందోబస్తుతో కళ్యాణ వేదిక పైకి చేరుకున్న ముఖ్యమంత్రి నూతన దంపతులకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వధూవరులు –మిగతా4లో..

# చెంచుల ఆర్థిక పరిస్థితులపై రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆరా


రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో జిల్లా కలెక్టర్, ఎస్పీ

**నాగర్‌కర్నూల్, మార్చి 14 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా నల్లమల అడవుల్లో జీవిస్తున్న చెంచు గిరిజనుల జీవన విధానం, ఆర్థిక స్థితిగతులపై రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అధికారులతో సమగ్రంగా చర్చించారు. శనివారం కుటుంబ సమేతంగా శ్రీశైలం దేవస్థానంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణంలో భాగంగా ఆయన నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూరులోని తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్‌లో కాసేపు విరామం తీసుకున్నారు. ఈ సందర్భంగా నల్లమల్ల అడవుల్లోని వివిధ చెంచు పెంటల్లో జీవిస్తున్న గిరిజనుల జీవన విధానం, ఆర్థిక పరిస్థితులు, వారి సంస్కృతి గురించి స్థానిక అధికారులను గవర్నర్ అడిగి తెలుసుకున్నారు. గవర్నర్ దత్తత తీసుకున్న చెంచు పెంటల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా సోలార్ విద్యుత్, త్రాగునీటి సదుపాయాలు, నిధుల వినియోగం, ఇందిరమ్మ ఇండ్లనిర్మాణాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాల వివరాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రాష్ట్ర గవర్నర్‌కు వివరించారు. అదేవిధంగా అమ్రాబాద్ టైగర్‌రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోఉన్న అపారమైన సహజ వనరులు, జలపాతాలు, వన్యమృగ సంపద, శైవ క్షేత్రాలు, చారిత్రక కట్టడాలు, ఎకో టూరిజం అభివృద్ధికి ఉన్నఅవకాశాలపై కూడా అధికారులు –మిగతా4లో..

# ముమ్మరంగా శానిటేషన్

**ఉత్సాహంగా కొనసాగుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక**


దేవరకద్రలో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 14 ప్రభాతవార్త:** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ గ్రామీణ ఉపాధి శాఖ ద్వారా శుక్రవారం 9 వ రోజు కార్యక్రమాలను జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో, ప్రజల భాగస్వామ్యంతో శానిటేషన్ మెరుగుపరచడం, దోమలనివారణ కోసం ఫాగింగ్, గ్రామాల్లో ఉన్ననర్సరీల నిర్వహణ పనులను గుర్తించి వాటి సంరక్షణకు చర్యలు తీసుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 16 మండలాల్లో 423 గ్రామపంచాయతీలు ఉండగా, వాటిలో మొత్తం 423 నర్సరీలు ఉన్నాయి. అందులో 354నర్సరీలలో నిర్వహణ పనులను గుర్తించి చేపట్టారు. జిల్లాలో అన్ని గ్రామపంచాయతీల్లో నిర్వహించిన సర్వేలో మొత్తం 9,082 వీధి కుక్కలను గుర్తించగా, వాటిలో 26 కుక్కలకు స్టెరిలైజేషన్ టీకాలు ఇచ్చారు. అడ్డాల్ మండలంలో మొత్తం 17 గ్రామ పంచా యతీలు ఉండగా, 17 నర్సరీలు ఉన్నాయి. వీటిలో 4 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. బాలానగర్ మండలంలో37 గ్రామపంచాయ తీలు, 37 నర్సరీలు ఉన్నాయి. కార్యక్రమం సందర్భంగా 7 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామపంచాయతీల్లో 990 వీధి కుక్కలను గుర్తించారు.

**భూత్పూర్ మండలంలో** 19 గ్రామపంచాయతీలలో , 19 నర్సరీలు ఉండగా వాటిలో 15 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 591 వీధి కుక్కలను గుర్తించారు. –మిగతా4లో..

# చేనేత కళాకారులకు మగ్గాలు పంపిణీ

**కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో చేనేత కళాకారులు తమ జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలి : ఎంపీ డీకే అరుణ**


8 మంది నిరుద్యోగులకు సుమారు ఆరు లక్షల రూపాయల విలువైన కార్ట్‌లను అందజేస్తున్న ఎంపీ డీకే అరుణ

**నారాయణపేట, మార్చి 14 ప్రభాతవార్త:** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో కోటకొండ చేనేత క్లస్టర్ పథకం భాగంగా మగ్గాలు, పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్లస్టర్ పథకంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు అందిస్తుండగా, చేనేత కార్మికులు 10 శాతం వాటా చెల్లించి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని ఉపయోగించుకుని చేనేత కళాకారులు తమ జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలని అన్నారు. భవిష్యత్తులో కూడా చేనేత కార్మికులకు అవసరమైన సహాయ సహకారాల కోసం తాను ఎప్పుడూ వారి వెన్నంటే ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మొదటి విడతగా 72 మంది చేనేత కళాకారులకు మగ్గాలు, పరికరాలను పంపిణీ చేశారు. తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్, నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ సహకారంతో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో ఎగ్స్, చికెన్ ఫాస్ట్ ఫుడ్ కార్ట్‌లను కూడా పంపిణీ చేశారు. 8మంది నిరుద్యోగులకు సుమారు ఆరు లక్షల రూపాయల విలువైన కార్ట్‌లను అందజేశారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆమె సూచించారు. అదేవిధంగా భూనీడ్ గ్రామంలో అరబిందో హెల్త్ కేర్‌లిమిటెడ్ సహకారంతో ఏర్పాటు చేసిన త్రాగునీటి శుద్ధి కేంద్రంను ఎంపీ డీకే అరుణ ప్రారంభించారు. ప్రజలు కలుషిత నీరు త్రాగి అనారోగ్యానికి గురికాకుండా ఉండేందుకు శుద్ధి చేసిన త్రాగునీరు వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు డి. బాబు, కోటకొండ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాసులు, ప్రగతి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు సొడం నర్సిములు, అభివృద్ధి అధికారి రాజేష్ బాబు, సహాయ అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు సత్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. చేనేత కళాకారులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పనుల్లో జాప్యం వద్దు..

- నిధుల వినియోగంలో పారదర్శకత ఉండాలి!
- ప్యాకేజీ16 కాలువ పనుల్లో జాప్యంపై మంత్రి ఆగ్రహం
- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : మంత్రి జూపల్లి కృష్ణారావు


అధికారులతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**వనపర్తి ప్రతినిధి, మార్చి 14 ప్రభాతవార్త:** కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక, సాగునీటి ప్రాజెక్టుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని, ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా పారదర్శకత పాటించాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం వనపర్తి ఐడీఓసీ కార్యాలయంలో ఏదుల, పాన్‌గల్, చిన్నంబావి, వీపనగండ్ల మండలాలకు చెందిన సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీడీఓలు, డీపీఓ, డీఎల్పీఓలతో మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సాంకేతిక ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని హౌసింగ్ పీడీ, ఏఈలను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను స్వయంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై మంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నిధులను ఏఏ పనులకు ప్రాధాన్యత క్రమంలో ఖర్చు చేయాలో వివరిస్తూనే, గ్రామాభివృద్ధిలో అధికారుల పాత్ర అత్యంత కీలకమని గుర్తు చేశారు. అనంతరం నీటి పారుదల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి జూపల్లి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, కాలువ లైనింగ్, డిస్ట్రిబ్యూషన్ పనుల పురోగతిని సమీక్షించిన ఆయన.. ప్యాకేజీ16 కాలువ పనుల్లో జరిగిన అవకతవకలపై సీఈ, ఎస్ఈ స్థాయి అధికారులను నిలదీశారు. పనుల్లో నాణ్యత లోపించడం, నిధుల దుర్వినియోగంపై అసహనం వ్యక్తం చేస్తూ, వెంటనే ఈ అంశాన్ని రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ప్యాకేజీ 16కు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని వెంటనే అందజేయాలని ఆదేశించిన మంత్రి, త్వరలోనే తాను స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పర్యవేక్షిస్తానని స్పష్టం చేశారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# కోతుల బెడదతో కొండముచ్చు వేషం

**ఉప్పునుంతల, మార్చి 14 ప్రభాతవార్త :** అచ్చంపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలో కోతుల బెడద ఎక్కువవ్వడంతో సర్పంచ్ నీలం శేఖర్ యాదవ్ మల్టి వర్కర్ తో కొండముచ్చును పోలిన డ్రస్‌ను వేయించి గ్రామం నుంచి తరిమే ప్రయత్నం చేశారు. శనివారం మల్టి వర్కర్ జర్పుల జగన్ కు డ్రస్ వేయించి గ్రామ వీధు ల్లో కలియ తిప్పారు. వింత వేషధారణ చూసిన కోతులు కొంత వరకు ఆందోళన కు గురై ఇండ్లపైకి, చెట్ల పైకి పరుగులు పెట్టాయి. ఆదివారం పూర్తి స్థాయిలో గ్రామస్థుల సహకారంతో కోతుల నివారణ చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. నల్లమలలో ఏజెన్సీ దట్టమైన అడవుల్లో ఉండవల్సిన కోతులు మైదాన ప్రాంతం గ్రామాల్లో, పల్లెల్లో ప్రవేశించి విలువైన పంటలను ధ్వంసం చేయడంతో గ్రామాల్లో ప్రవేశించి ఇండ్లలో –మిగతా4లో..


సింగారంలో కొండముచ్చు వేషధారణలో మల్టీ వర్కర్ జగన్

# తొలిరోజు పది పరీక్షా ప్రశాంతం

- విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి
- గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్


పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల మార్చి 14, ప్రభాతవార్త:** పదో తరగతి వార్షిక పరీక్షలను విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రారంభమైన నేపథ్యంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ నిర్వహించాలని, విద్యార్థులు ఇన్విజిలేటర్లు, ఇతర ఎవరూ కూడా పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్స్ తీసుకురాకుండాకట్టుదిట్టంగాతనిఖీలు చేయాలన్నారు. వేసవి కారణంగా విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, ఫ్యాన్లు వెలుతురు ఉండేలా చూడాలని, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ పర్యటనలోజిల్లా విద్యాశాఖ అధికారిని విజయలక్ష్మి, జిల్లా పరీక్షల సమన్వయకర్త శ్రీనివాసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిభకు శారీరక వైకల్యం అడ్డు కాదు


పరీక్షలు రాయడానికి వస్తున్న సాయికుమార్

**దేవరకద్ర, మార్చి 14 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయి. శనివారం కౌకుంట్ల మండలానికి చెందిన కుమ్మరి చిన్న నరసింహులు కుమారుడు కే. సాయికుమార్ శారీరక వైకల్యం, వినికిడి లోపం, ఉండి పదో తరగతి పరీక్షకు తన తల్లితో హాజరై తన ప్రతిభకు ఏదీ అడ్డు కాదని నిరూపించాడు. శారీరక ఇబ్బందులు ఉన్న చదువుపై ఆసక్తి, కృషితో పరీక్షలకు సిద్ధమై ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచాడు. అతని ధైర్యసాహసాలనుఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రసంశిం చారు. కష్టాలను జయిస్తూ, లక్ష్యాన్ని సాధించాలనే సంకల్పంతో ముందు కు సాగుతున్న ఈ సాయికుమార్ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు.

# రేపటి నుంచి ఒంటిపూట బడులు

**నర్వ, మార్చి14 ప్రభాతవార్త :** తెలంగాణలో రేపటి నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఉదయం 8గం.ల నుంచి మధ్యాహ్నం 12.30 గం.ల నుంచి పాఠశాలలను నిర్వహిస్తారు. ఈ మేరకు తెలంగాణ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకుఈ నిబంధన వర్తిస్తుందని విద్యాశాఖ పేర్కొంది. ఏప్రిల్ 23 వరకు ఒంటి పూట బడులు కొనసాగుతాయని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కావడంతో వారికి మాత్రం మినహాయింపు ఉంది. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి పాఠశాలల నడిపితే వారిపైన శాఖాపరమైన చర్యలు ఉంటాయని ఎంఈఓబి రాంరెడ్డి తెలిపారు.

## ఆసరా గోడ పత్రిక విడుదల



గోడ పత్రికను విడుదల చేస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల, మార్చి 14, ప్రభాతవార్త:** నేడు ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్‌నెస్ (ఆసరా) సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన గోడపత్రికలను జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులు తమ హక్కుల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, కల్తీ ఆహారం, నకిలీ ఉత్పత్తులు మరియు అన్యాయ వ్యాపార విధానాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వంతో పాటు సామాజిక సంస్థలు కూడా సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, ఆసరా జిల్లా అధ్యక్షుడు రంగు భరత్, సంస్థ కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షుడు జగదీష్ పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు

**గద్వాల, మార్చి 14,ప్రభాతవార్త:** షెడ్యూలు కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం జోగులాంబ గద్వాల జిల్లా ఆధ్వర్యంలో షెడ్యూలు కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ యువత ఆర్థిక పురోగతి సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి యాక్షన్ ప్లాన్ 2025.26 ఆర్థిక సంవత్సరం క్రింద రూ.1.00 వరకు ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలకు (90 సబ్సిడీ), రూ.3.00 లక్షల విలువ గల త్రి చక్ర ఎలక్ట్రికల్ ఆటో (ప్యాసింజర్/గూడ్స్) వాహనాలకు (70 సబ్సిడీ),రూ.3.00 నుండి రూ. 7.00 లక్షల వరకు(రూ.5.00 లక్షల వరకు 60 సబ్సిడీ) సోలార్ యూనివర్స్ పంప్ కంట్రోల్, వ్యవసాయ అనుబంధ భాగాల యూనిట్లను లోన్ క్రింద ప్రకటించడం జరిగిందన్నారు. 2150 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన అభ్యర్థులు ఉపాధి హామీ పథకాలకు, 2160 సంవత్సరాలలోపు అభ్యర్థులు భూ సంబంధ, వ్యవసాయ సోలార్ పరికరాల పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల సంవత్సర ఆదాయంరూరల్ వారికి రూ.1.50లక్షలు, అర్బన్‌వారికి రూ.2.00 లక్షలు మించి ఉండరాదన్నారు. కుల, ఒక సంవత్సరంలోపు ఆదాయ ధృవ పత్రాలు, ఆధార్ కార్డ్ మరియు ఫుడ్ సెక్యూరిటీ కార్డ్ ఎఫ్ ఎస్‌సీసీఏఆర్‌డి కలిగిన దారిద్ర రేఖకు దిగువన బి పి ఎల్ అభ్యర్థులు మాత్రమే ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ద్వారా ధరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ నమోదు ప్రక్రియ ఈనెల 17 నుంచి 24 వరకు అందుబాటులో ఉంటుందన్నారు.మరిన్ని వివరాల కొరకు జిల్లాలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం, రూమ్ నెం.సీ8, ఒకటవ అంతస్తు, ఐడిఓసి, జోగులాంబ గద్వాలజిల్లా కేంద్రంలో సంప్రదించవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి జల్లి బిందె ఉత్సవాలు



స్వామివారిని దర్శించుకున్న నేతలు

**కోయిలకొండ మార్చి 14,ప్రభాతవార్త:** కోయిలకొండ మండలం మోదీపూర్ గ్రామంలో స్వయంభుగా వెలసిన ఆంజనేయస్వామి జల్లి బిందె ఉత్సవాలు శనివారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలో గల చెరువు నుంచి గంగాజలం భాజా భజంత్రీలతో, భక్తుల భజన పాటలతో ఆలయానికి తీసుకువచ్చి స్వామివారికి పంచామృత అభిషేకం, నైవేద్యం సమర్పించి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణాల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులు ఆలయము చుట్టూ ట్రాక్టర్లతో, ఎద్దుల పండ్లతో ప్రదక్షిణలు నిర్వహించి తమ మొక్కలు చెల్లించుకున్నారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్త జనానికి గ్రామస్తులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమంలో నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి సోదరుడు రవీందర్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ రవి, మండల మాజీ జెడ్పిటిసి సభ్యుడు విజయభాస్కర్ రెడ్డి, కోయిలకొండ మాజీ సర్పంచ్ బి కృష్ణ, సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి,పాలనాగయ్య, గ్రామ సర్పంచ్ రాజు నాయక్, గ్రామ ఉపసర్పంచ్ రామకృష్ణ, నరహరి గౌడ్, నవీన్‌గౌడ్, రవిగౌడ్, బుగ్గయ్య,రాఘవులు, బాలరాజ్ గౌడ్, రాఘవులు, బి నర్సింలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి అరతులం బంగారం వితరణ

**కెటిదొడ్డి మార్చి 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామం కొండ పై వెలిసిన శ్రీ శ్రీ పాగుంట లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి కొరకు శనివారం ఉదయం జోగులాంబ గద్వాల జిల్లాఅయిజ మండలం సింధనూరు గ్రామానికి చెందినజి.జ్యోతి భర్త జి.నర్సింహులు అరతులం బంగారం దేవాలయం పెద్దలకు అందజేశారు.వారికి పూజారులు, పెద్దలు ,ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సన్మానం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయం పెద్దలు,తదితరులు పాల్గొన్నారు

## వెల్టూర్‌లో నర్సరీ పరిశీలన


వెల్టూర్ నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలిస్తున్న సర్పంచ్ వెంకటేష్

**ఉప్పునుంతల,మార్చి14 ప్రభాతవార్త:** మండలంలోని వెల్టూర్ గ్రామ పంచాయతీ పరిధిలో నడిపిస్తున్న నర్సరీని గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్ పరిశీలించారు.నర్సరీలో పెంచుతున్న మొక్కలు ఎండిపోకుండా చూడాలని నర్సరీ పెంపకం దారులకు సూచించారు. ఈ సంవత్సరం హరిత హారం కార్యక్రమం విజయవంతంగా కొనసాగించేందుకునర్సరీలో ఉన్న ప్రతి మొక్కను కాపాడా లని సర్పంచ్ సూచించారు.నర్సరీ పరిశీలించిన వారిలోగ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి ఉమా శంకర్,వార్డు సభ్యులు బూరంనరేష్, పుట్టమల్లయ్య, గ్రామస్తులు జానయ్య, ఈదమయ్య ఉన్నారు.

## అక్రమంగా ఎల్పీజీ సిలిండర్ల వినియోగంపై చర్యలు


తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

**నారాయణ పేట, మార్చి 14 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లాలో అక్రమంగా గృహ ఎల్పీజీ సిలిండర్లను ఉపయోగిస్తే వాటిని సీజ్ చేయడం జరుగుతుందని సివిల్ సప్లై జిల్లా మేనేజర్ బాలరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.పేట పట్టణంలోని హోటళ్లపై ఎన్ఫోర్స్మెంట్ డీటీతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ తనిఖీల్లో 14 గృహ ఎల్పీజీ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న సిలిండర్లను తదుపరి ఆదేశాలు వచ్చేవరకు భద్రంగా ఉంచేందుకు గురుకృప భారత్ గ్యాస్ ఏజెన్సీకి అప్పగించినట్లు వెల్లడించారు. హోటళ్లు, ఇతర వ్యాపార సముదాయాలలోగృహ వినియోగానికి సంబంధించిన సిలిండర్లను అక్రమంగా ఉపయోగిస్తే కఠిన చర్యలు తప్పవని సివిల్ సప్లై జిల్లా మేనేజర్ హెచ్చరించారు.

## పదో తరగతి విద్యార్థులకు ఉచిత రవాణా

- బీజేవైఎం రాష్ట్ర నాయకుడు ప్రవీణ్ రెడ్డి ముందడుగు

**ధన్వాడ, మార్చి 14 ప్రభాతవార్త :** ధన్వాడ మండలంలోని గున్ముక్ల, మంత్రోనిపల్లి, ఎంనోనీపల్లి, కంసన్‌పల్లి గ్రామాలకు చెందినపదోతరగతి విద్యార్థుల కోసం గున్ముక్ల గ్రామానికి చెందిన బీజేవైఎం రాష్ట్ర నాయకుడు ప్రవీణ్ రెడ్డి ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలోవిద్యార్థులు పరీక్షా కేంద్రం అయినధన్వాడకు వెళ్లడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకూడదనే ఉద్దేశంతో ఈ ఏర్పాట్లు చేశారు.పరీక్షలు పూర్తయ్యే వరకు విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకునేలా తన సొంత ఖర్చుతో వాహనాలను ఏర్పాటు చేసినట్లు ప్రవీణ్‌రెడ్డి తెలిపారు.గ్రామీణ ప్రాంతాలనుంచి వచ్చే విద్యార్థులకురవాణా సౌకర్యాల కొరత ఉండటంతో వారుఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.

# పేట జిల్లాలో సిలిండర్లకు కొరత లేదు

● స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్రరెడ్డి


అధికారులతో మాట్లాడుతున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి

**నారాయణ పేట, మార్చి 14 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో గృహ అవసరాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి తెలిపారు. అవసరమైన మేరకు సరఫరా జరిగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనుతో కలిసి గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులు, పౌరసరఫరాలశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎల్‌పీజీ డీలర్ల వద్ద బుకింగ్‌లు, స్టాక్, సరఫరా వివరాలను ప్రతిరోజూ నివేదిక రూపంలో సమర్పించాలని ఆదేశించారు. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో చమురు, ఎల్‌పీజీ గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని తెలిపారు. జిల్లా ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దనిసూచించారు. అదేవిధంగా ఆసుపత్రులు, విద్యాసంస్థల వసతి గృహాలు, అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు గ్యాస్ సరఫరా చేయాలని చెప్పారు.గృహావసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగించినా లేదా అక్రమంగా నిల్వ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని పౌర సరఫరాల శాఖ అధికారులు, డీటీలు, ఎస్ఐలతో కూడిన ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బృందాలు హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహిస్తాయని చెప్పారు. గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించినట్లు తేలితే నిత్యావసర వస్తువుల చట్టం కింద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆన్‌లైన్‌లో బుక్ చేసిన వినియోగదారులకు సకాలంలో సిలిండర్లు అందేలా చూడాలని, డెలివరీ బాయ్‌లు సిలిండర్లను మళ్లింపు చేయకుండా డీలర్లు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి బాల్‌రాజ్, జిల్లా మేనేజర్ సైదులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎంఏ రషీద్, గ్యాస్ డీలర్లు, ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులు పాల్గొన్నారు.

# నిత్య సాధనతోనే లక్ష్యం సాకారం



మాట్లాడుతున్న బండారి శాంతికుమార్

**దామరగిద్ద, మార్చి 14 ప్రభాతవార్త :** విద్యార్థులు కరాటే వంటి ఆత్మరక్షణ విద్యల్లో నిత్య సాధన చేస్తూ ఉన్నత స్థానాలు సాధించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతికుమార్ అన్నారు. శనివారం దామరగిద్ద మండల కేంద్రంలోని రెయిన్‌బో పాఠశాలలో ఏఆర్ స్పోర్ట్స్ మెటీరియల్ అకాడమీ " ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్‌ల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు ఆత్మరక్షణకు ఉపయోగపడే కరాటే వంటి విద్యలను నేర్చుకోవాలని సూచించారు. ఈ విద్యల ద్వారా దేహదారుఢ్యంతో పాటు మనో వికాసం కూడా కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టార్లు రవి నాయక్, రెనివట్ల నరసింహ, దామరగిద్ద సర్పంచ్ కనికిరెడ్డి, ఉప సర్పంచ్ సత్యనారాయణ, తాండ సర్పంచ్ శరణ్య నాయక్, ఉప సర్పంచ్ సీతూ నాయక్, మాజీ సర్పంచులు పుట్టి ఈదప్ప, బాబూనాయక్, నాయకులు ఎం. అశోక్, బీజేపీ నాయకులు గోపాల్ రావు, పాఠశాల కరస్పాండెంట్ కె.రాఘవేంద్ర గౌడ్, ఆర్ఎస్ఎస్ జిల్లా సామాజిక సమరసత ప్రముఖ్ హెచ్. సత్యనారాయణ రెడ్డి, విద్యార్థులు,తల్లిదండ్రులుపాల్గొన్నారు. అనంతరం అర్హత సాధించిన విద్యార్థులకు అతిథుల చేత బెల్టులు ప్రదానం చేశారు.

# ఆస్తి పన్ను చెల్లించకుంటే కఠిన చర్యలు


ఆస్తి పన్ను చెల్లించని వ్యాపార సముదాయానికి తాళం వేస్తున్న మున్సిపల్ సిబ్బంది

**ఆత్మకూర్ మార్చి 14, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో వ్యాపార సముదాయాలు మరియు గృహాల యజమానులు ఈ నెల 31వ తేదీ వరకు ఆస్తిపన్ను చెల్లించని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ చెక్ని శశిధర్ హెచ్చరించారు.ఈ మేరకు ఆయన ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ గడచిన 15 రోజులుగా మున్సిపల్ కేంద్రంలోని ప్రతి వార్డులో తమ వార్డు ఆఫీసర్స్ ఆ రైలు తదితరులు కలిసి కట్టుగా ఆస్తిపన్ను వసూలు కోసం చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఏమాత్రం ప్రజలను స్పందన రాకపోవడం విచారకరమని ఆయన అన్నారు.2018 సంవత్సరం నుండి నేటి వరకు ఆస్తిపన్ను చెల్లించని వారి ఇండ్లకు, వ్యాపార సముదాయాలకు తాళాలు వేయడమే కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సైతం వెనకాడబోమని ఆయన హెచ్చరించారు.గత వారం రోజులుగా ప్రతినిత్యం మున్సిపల్ శాఖ సిబ్బంది కేవలం ఆస్తి పన్ను వసూలు మీదనే దృష్టి కేంద్రీకరించడంతో పట్టణంలో సమస్యలు కూడా పేరుకుపోయే ప్రమాదం ఉందని తద్వారా ప్రజలు గుర్తించి తమ సిబ్బందికి సహకరిస్తూ ఆస్తిపన్ను చెల్లించేందుకు తక్షణమే ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే పెద్ద మొత్తంలో బకాయి ఉన్నవారి వ్యాపార సముదాయాలకు తాళాలు వేసినట్లుగా ఆయన తెలిపారు.

## మొదటి రోజు ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు


మొదటి రోజు పరీక్షలు రాస్తున్న పదవ తరగతి విద్యార్థులు


మొదటి రోజు పరీక్షలు రాసిన పదవ తరగతి విద్యార్థులు


**నారాయణపేట, మార్చి14 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా నిర్వహించబడ్డాయి. పరీక్షలు సజావుగా జరగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షలు ప్రారంభమైన సందర్భంగా జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్ హైస్కూల్, బ్రిలియంట్ హై స్కూల్‌లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షా కేంద్రాల్లోని తరగతి గదుల్లోకి వెళ్లి పరీక్షల నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. జిల్లాలో మొత్తం 8,319 మంది పదో తరగతి విద్యార్థులు నమోదు కాగా, అందులో 8,306 మంది పరీక్షలకు హాజరయ్యారు. 13 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు తాగునీరు, ప్రథమ చికిత్స మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మూత్రశాలలు,మరుగుదొడ్లు,తరగతి గదుల్లో సరిపడాగాలి ప్రవాహం వంటి కనీస సౌకర్యాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు.పరీక్షా కేంద్రాలలో ఎక్కడా చిన్నపాటి పొర పాట్లకు కూడాఅవకాశం లేకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థులుప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలురాసేలాచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

**నర్వ, మార్చి 14 ప్రభాతవార్త:** శనివారము నిర్వహించిన పదవ తరగతి వార్షి కపరీక్షలు న ర్వమండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కేజీబీవితో పాటు పెద్దకడుమూర్ పరీక్ష కేంద్రాలలో మొదటిరోజు ప్రశాంతంగా ముగిశాయి. విద్యార్థిని, విద్యార్థులు ఉదయం ఎనిమిది గంటలకే పరీ క్షకేంద్రాలకు చేరుకుని వారికి కేటాయించిన హాల్‌టికెట్ నెంబర్లను సరిచూసుకొని పరీ క్షకేంద్రాల్లోకి వెళ్లి పరీక్షలు వ్రాశారు. మూడు పరీక్ష కేంద్రాలలో కలిపి మొత్తము 432 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఏ ఒక్కపరీక్ష కేంద్రంలో కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పది పరీక్షలుసజావుగా జరిగాయని ఎంఈఓ బి.రాం రెడ్డి తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎస్సై పబ్బతి రమేష్ ఆధ్వర్యంలో మూడు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులతో బందోబస్తు నిర్వహించారు.

**ఉప్పునుంతల, మార్చి14 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదిపరీక్షల కేంద్రంలోపరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉప్పునుంతల, కంసానిపల్లి, వెల్టూర్, పెనిమిళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 151 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని పరీక్షల ముఖ్య నిర్వహణ అధికారి రజాక్, డిపార్ట్ మెంటల్ అధికారి జఫార్‌లు తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉప్పునుంతల ఎస్ఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**దామరగిద్ద, మార్చి14 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వార్షిక పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని ఎనిమిది ఉన్నత పాఠశాలల నుంచి మొత్తం 549 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు .ఇందులో 313 మంది బాలురు, 236 మంది బాలికలు ఉన్నారు. కానుకుర్తి పరీక్షా కేంద్రంలో 214 మంది, దామరగిద్ద కేంద్రంలో 264 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా, మిగతా విద్యార్థులు దామరగిద్ద గురుకుల సింగారం కేంద్రంలో పరీక్షలకు హాజరవుతున్నారు. మొదటి రోజు నిర్వహించిన తెలుగు పేపర్ ఎటువంటి అంతరాయం లేకుండా ప్రశాంతంగా జరిగింది. దామరగిద్ద కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్ రఘువీర్ నామాజీ, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ శ్రీ లక్ష్మణ్ పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించారు. కానుకుర్తి కేంద్రంలో సూపరింటెండెంట్ ఆంజనేయులు, మండల విద్యాధికారి కృష్ణారెడ్డి పర్యవేక్షించారు.పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల దామరగిద్ద స్టాఫ్ సెక్రటరీ శంభులింగం హాజరయ్యారు.

## బొడ్రాయి పండుగ నిర్వహించొద్దని వినతి


గ్రామ కార్యదర్శికి వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**వెల్దండ, మార్చి 14 ప్రభాతవార్త:** మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో మే 3,4,5,6 తేదిలలో గ్రామంలో ఆచారాలకు విరుద్ధంగా ఏకపక్షంగా తలపెట్టిన బొడ్రాయి పండుగను నిర్వహించొద్దని మాదిగ మేరత్లు,యువకులు గ్రామ కార్యదర్శి సైదమ్మకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాదిగ మేతర్లు, యువకులు మాట్లాడుతూ గ్రామంలో మాదిగల పోషమ్మ దేవాలయ నిర్మాణం పూర్తి అయినా వెంటనే బొడ్రాయి పండుగను నిర్వహించాలని కోరినప్పటికీ గ్రామ ఆచారాలకు, సాంప్రదాయాలకు విరుద్ధంగా మాదిగ కులాన్ని అవమానించే రీతిలో గ్రామంలో కొంతమంది అగ్రకుల రెడ్డి,బిసి వర్గాల నాయకులు ప్రేరేపించి ఈ బొడ్రాయి పండుగను నిర్వహించి దళిత వర్గాల ప్రజలను విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నారని గ్రామ మాదిగలు ఆరోపించారు. మాదిగలను అవమానించే కుట్రలు మానుకొని బొడ్రాయి పండుగను వాయిదా వేసి మాదిగల పోశమ్మ దేవాలయం నిర్మాణానికి అవకాశం కల్పించాలని లేని పక్షంలో మాదిగ, మేతర్లు లేని బొడ్రాయి పండుగను బహిష్కరించి,మాదిగ ఆత్మగౌరవ సభలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాదిగ సంఘం నాయకులు, మేతర్లు పోలేరాజు, కాటిక రమేష్, తక్కళ్ళపల్లి జగన్,కాటిక సహదేవా, పోలే రాజేష్, తక్కళ్ళపల్లి మహేష్, పోలే సురేష్, కాటిక సురేష్, పోలే అయోధ్య, కాటిక జంగయ్య, కొప్పు వెంకటేష్, ఊర శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## 16న ప్రజావాణి కార్యక్రమం రద్దు

**గద్వాల మార్చి 14,ప్రభాతవార్త :** ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల 16న రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16 నుంచి 18 వరకు ఐడిఓసిలో జనాభా గణనపై అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. తదుపరిసోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం గురించి ప్రజలకు మళ్ళీ తెలియజేయడం జరుగుతుందని, ఇట్టి విషయం గుర్తించి ప్రజలు అసౌకర్యానికి గురి కాకూడదని తెలిపారు.

## అంతరించిపోతున్న కళలను ప్రోత్సహించాలి

ఎమ్మెల్యే మాతృమూర్తి జనంపల్లి శశికళ రెడ్డి



**రాజాపూర్, మార్చి 14 ప్రభాతవార్త:** రాజాపూర్ సమాజంలో అంతరించిపోతున్న కళలను, కళాకారులను, సాంప్రదాయ నాటక రంగాన్ని ప్రోత్సహించడం చాలా అవసరమని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి జనంపల్లి శశికళ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి రాజాపూర్ మండలం చెన్నవెల్లి గ్రామంలో నిర్వహించిన ఆది చింతల మునిరంగ స్వామి నాటకంలో ఆమె పాల్గొన్నారు. వీధి నాటకాన్ని ఏర్పాటు చేసిన కళాకారులను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. అనంతరం తనకు తోచిన సహాయాన్ని కళాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా శశికళ రెడ్డి మాట్లాడుతూ.. కళలు సృజనాత్మకతను, ఆలోచనా శక్తిని పెంచడమే కాకుండా,మన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడతాయ న్నారు. వీధి నాటకానికి హాజరైన జనంపల్లి శశికళ రెడ్డిని కళాకారులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదగిరి, ఉప సర్పంచ్ తోట భార్గవి చంద్రశేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు శివారెడ్డి, తోట తిరుపతిరెడ్డి, నాయకులు రమేష్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పాటిమీది యాదిరెడ్డి, కృష్ణయ్య, జంగయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదో రోజు చురుకుగా ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పనులు


పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న మున్సిపాలిటీ సిబ్బంది

**భూత్పూర్,మార్చి 14,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పనులు శనివారానికి తొమ్మిదో రోజుకు చేరుకున్నాయి.తొమ్మిదో రోజైన శనివారం పట్టణ మున్సిపాలిటీ సిబ్బంధి,ఉద్యోగులు స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో పారిశుధ్య చర్యలు చేపట్టారు. మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బంధి వాణిజ్య ప్రాంతాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం,నీటి నిల్వ లేకుండా చూడడం, వార్డుల్లో గుంతలు పూడ్చడం,డ్రైనేజీలను శుభ్రపరచడం వంటి చర్యలు చేపట్టారు.మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు సురక్షితంగా సరఫరా చేసేందుకు ఓహెచ్ఎస్ఆర్ నీటి ట్యాంకులను శుభ్రపరిచే కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌రావు,స్వచ్ఛ సర్వేచ్ఛన్ ఇంచార్జీ శివ ప్రసాద్ ఇతర పారిశుధ్య సిబ్బంధి పాల్గొన్నారు.

## పెళ్ళికానుకగా ఆర్థిక చేయూత


పెళ్ళికి ఆర్థిక సహాయం అందజేస్తున్న గ్రామసర్పంచ్

**వెల్దండ, మార్చి 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాచూర్ గ్రామ సర్పంచ్ గున్నేళ్ల శ్రీనివాస్ తన సొంతంగా పెళ్ళికానుకగా రూ. 10 వేలను శనివారం నూతన వధువు వరుడు సంధ్య శ్రీశైలంలకు అందజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం సర్పంచ్ శ్రీనివాస్ ఆడ కూతురు పెళ్లికి రూ. 10 వేలు ఆర్థికంగా సహాయం అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులుగూళ్లజంగయ్య,రాస్కే జంగయ్య,చెట్లశ్రీశైలం, కెరామకృష్ణ, గంగాధరిరమేష్, మదర్ మల్లయ్య, సురేష్ రెడ్డి,పాండు, మల్లయ్య, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తిప్పాపూర్‌లో చురుకుగా సాగుతున్న గ్రామపంచాయతీ పనులు

**ఉప్పునుంతల, మార్చి 14 ప్రభాతవార్త:** మండలంలోని తిప్పాపూర్ గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి.శనివారం గ్రామపంచాయతీ భవనం స్లాబ్ నిర్మాణ పనులు ప్రారంభించారు. స్లాబ్ పనులకు గ్రామ సర్పంచ్ గ్రామ సర్పంచ్ రాజపుత్ర మహేష్ సింగ్ పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజపుత్ర మహేష్ సింగ్,ఉప సర్పంచ్ ఎడ్ల చంద్రయ్య యాదవ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాడి పశువులకు గాలికుంటు టీకాలు

**వనపర్తి, మార్చి14 ప్రభాతవార్త:** పెద్దమందడి మండలం, మణిగిల్ల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం పాడి పశువులు, వేస్తున్న గాలికుంటు నివారణకు టీకాలు వేయించాలని మణిగిల్ల గ్రామ సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గ్రామంలో శనివారం రోజు మండల పశువైద్యాధికారి డా. కె.శ్యాము ఆధ్వర్యంలో పాడి పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధి నివారణకు ప్రభుత్వం ఏటా రెండుసార్లు టీకాలను వేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని పాడి రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. గ్రామంలో బర్రెలు 101, ఆవుల 30, మొత్తం 131, పశువులకు టీకాలు వేశామని పశు వైద్యాధికారి డా. శ్యామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గణేష్, గ్రామ వార్డ్ మేంబర్స్ శ్రీకాంత్ రెడ్డి, ఉషన్న , గ్రామ పెద్దలురాములు,బుచ్చన్న,నారాయణ, ఎల్లయ్య పాడిరైతులు, పశువైద్య సిబ్బంది రాజేష్, మాధవయ్య, గోపాలమిత్ర రవి కుమార్ పాల్గొన్నారు.


పాడి పశువులకు గాలికుంటు టీకాలు వేస్తున్న గ్రామ సర్పంచ్

## జర్నలిస్టుల కుటుంబాలకు జీఎంఆర్ భరోసా

### ఎమ్మెల్యే సొంత ఖర్చులతో హెల్త్ కార్డులు బీమా సౌకర్యం



టీయూడబ్ల్యూజే ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి జర్నలిస్టుల హెల్త్ కార్డుల సమస్యపై వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**దేవరకద్ర,మార్చి 14 ప్రభాతవార్త:** జర్నలిస్టులకు రేవంత్ ప్రభుత్వం అండగా ఉంటుందని, జర్నలిస్టులతో రేవంత్‌కు విడదీయరాని బంధం ఉందని, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి కుటుంబాల ఆరోగ్య భద్రతకు తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని దేవరకద్ర ఎమ్మెల్యే స్పష్టం చేశారు. శనివారం దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో టీయూడబ్ల్యూజే ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి జర్నలిస్టుల హెల్త్ కార్డుల సమస్యపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ కీలక హామీలు ఇచ్చారు. ప్రభుత్వపరంగా జర్నలిస్టులకు వచ్చే సహాయంతో పాటు తన వంతుగా వ్యక్తిగత సహాయం కూడా అందిస్తానని పేర్కొన్నారు. నూతన అక్రిడేషన్ కార్డులు వచ్చిన వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ తన సొంత ఖర్చులతో హెల్త్ కార్డులు ఇప్పిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తన సొంత నిధులతో యాక్సిడెంటల్ బీమా సైతం చేయిస్తానని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో కష్టపడే జర్నలిస్టుల కుటుంబాలకు ఆరోగ్య విషయంలో ఎలాంటి ఇబ్బంది రాకుండా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా జర్నలిస్టులు గత ప్రభుత్వంలో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారని,కానీ రేవంత్ ప్రభుత్వం వచ్చాక జర్నలిస్టులకు అనేక సంక్షేమ పథకాలను వర్తింప చేస్తున్నారు. ప్రధానంగా ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు లాంటి సమస్యల పరిష్కారానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ విషయాలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, త్వరలోనే జర్నలిస్టులు మంచి శుభవార్త వింటారని, ఈ విధంగా జర్నలిస్టులకు తన వంతు కృషి చేస్తానన్నారు. సమాజ శ్రేయస్సు కోసం జర్నలిస్టులు నిరంతరం శ్రమిస్తున్నారని, కానీ వారి జీవన స్థితిగతులు పరిశీలిస్తే బాధాకరంగా ఉన్నాయని దేవరకద్ర ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు ఈ సమాజానికి మూలస్తంభంగా ఉన్నారని, అటువంటి జర్నలిస్టుల కుటుంబ నేపథ్యం దయానియంగా ఉందని పేర్కొన్నారు. జర్నలిస్టులు సమాజానికి సేవ చేస్తున్నారని, వారి కష్టాలను ప్రభుత్వం గుర్తిస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.

## ఉద్యోగ విరమణ పెన్షనర్స్ సంఘం సమావేశం



అధ్యక్షుడు బి. గోపాల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్, మార్చి 14 ప్రభాతవార్త :** ప్రతి నెల రెండవ శనివారం మక్తల్ అక్షర ఉన్నత పాఠశాలలో అధ్యక్షుడు బి.గోపాలం అధ్యక్షతన జరిగిన సమావేశంలో 45 మంది సభ్యులు పాల్గొని, తమ సమస్యలను వివరించుగా, వాటిని పరిష్కరిస్తామని అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం,బి. భాస్కర్ తెలిపారు. వారు మాట్లాడుతూ పెన్షనర్స్‌కు రావలసిన పెండింగ్లో ఉన్న బెనిఫిట్స్ను వెంటనే నగదు రూపంలో అందించాలని, గత సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 46మంది పెన్షనర్స్ వారికిరావలసిన బెనిఫిట్స్ అందక, మరణించారని ఆవేదన వ్యక్తపరుస్తూ, వారి ఆత్మశాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించి, ప్రభుత్వము వెంటనే పెన్షనర్స్ కు రావలసిన ఐదు డిఏలు, కొత్త పిఆర్సి,42 శాతం ఫిట్మెంటును వెంటనే చెల్లించాలని,ఉచిత ఆరోగ్య సేవలను విధి విధానాలతో అందించాలని, పెన్షనర్స్ను ఇబ్బంది పెట్టడం మాను కోవాలని, వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెన్షనర్స్ అందరూ ఈనెల చివరి వరకు తమ లైఫ్ సర్టిఫికెట్స్ మక్తల్ ఎస్టిఓలో అందించాలని వారు తెలిపారు. పెన్షనర్స్ అందరికీ వారి లైఫ్ పర్సనల్ డీటెయిల్స్ బుక్ లెట్ కాపిని అధ్యక్ష కార్యదర్శులు అందించారు. పెన్షనర్స్ అందరూ లైఫ్ సర్టిఫికెట్ అందించాలని, ఐటీ ఫార్మ్స్ సబ్మిట్ చేయాలని వారు తెలిపారు. అధ్యక్షుడు బి.గోపాల్ 70వ జన్మదిన సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలోగౌరవ అధ్యక్షుడు బి. సజ్జన, కోశాధికారి సిద్ధి లింగయ్య, సూర్య ప్రకాష్,సుజాత, కిష్టయ్యగౌడ్, విద్యావతి, నర్సమ్మ,సయ్యద్ మౌలాన, నారాయణరెడ్డి ,రాములు,తులసప్ప,తిప్పారెడ్డి,సురేందర్, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, వెంకటన్న, నర్సయ్య వాస్తు కృష్ణయ్య ఉంటే, జనార్ధన్, సిద్ధి రాములు,45 మంది సభ్యులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చడం ఆనందదాయకం



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, మార్చి 14 ప్రభాతవార్త :** ఆకలితో అలమటిస్తున్న పేదలకు అన్నం పెట్టి ఆకలి తీర్చడం ఎంతో గొప్ప విషయమని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ జూలూరు రమేష్‌బాబు అన్నారు. శనివారం లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా 300 మంది ప్రయాణికులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారాచేపడుతున్న సామాజిక సేవలు సమాజంలోని అన్ని వర్గాలకు సహాయ సహకారాలు అందిస్తున్నాయన్నారు. ప్రధానంగా ఆకలి తీర్చే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతున్నామన్నారు. ప్రతి ఒక్కరు తమవంతు సేవ పదిమందికి అందించేందుకు ముందుకు రావాలని అందుకు లయన్స్ క్లబ్ ను వేదిక చేసుకోవాలని జూలూరు రమేష్‌బాబు కోరారు. క్లబ్ అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీధర్‌మాట్లాడుతూ రమేష్‌బాబు దంపతుల వివాహవార్షికోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. బస్టాండ్లో ఉన్న పారిశుద్ధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కల్మిచర్ల గోపాల్, చార్టర్ ప్రెసిడెంట్ కల్మిచర్ల రమేష్, గుబ్బ కిషన్, బీచాని బాలకృష్ణ, జూలూరు ప్రకాష్, దారమోని గణేష్, గోవిందు శ్రీనివాస్, కంది ప్రవీణ్, శివ, జగదీశ్వర్, వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం హరీష్, గుగ్గిళ్ళశంకర్, మాచిపెద్ది రవి తదితరులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

### పాల్గొన్న యువనేత చించోడు అభిమన్యు రెడ్డి



**రాజాపూర్, మార్చి 14 ప్రభాతవార్త :** రాజాపూర్ మండల పరిధిలోని కొర్రతాండాలో చించోడు రేణుకాదేవి జ్ఞాపకార్థంతో యువ నాయకులు చించోడు అభిమన్య రెడ్డి నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం కన్నుల పండుగగా కొనసాగింది. ఈ పూజా కార్యక్రమాలు పండితుల మంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈ వేడుకల్లో కొర్రతాండ గ్రామ సర్పంచ్ కొర్ర జ్యోతి హాథీరాంతో పాటు చించోడు అభిమన్యు రెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలు, తాండవాసులు పాల్గొన్నారు.

### బీసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

## బీసీ సర్పంచులకు ఘన సన్మానం

**రాజాపూర్, మార్చి14 ప్రభాతవార్త:** రాజాపూర్ బీసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శనివారం నూతనంగా ఎన్నికైన బీసీ సర్పంచులను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో రాజాపూర్ మండలానికి చెందిన రాయపల్లి గ్రామ సర్పంచ్ కిష్టారం గాయత్రి మల్లేష్‌గౌడ్, ముదిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ మీనా శేఖర్ గౌడ్, ఖానాపూర్ గ్రామ సర్పంచ్ పూజారి శేఖర్,దోండ్లపల్లి గ్రామ సర్పంచ్ నర్సింలు, ఇదిగానిపల్లి గ్రామ సర్పంచ్ గణేష్ ఉన్నారు.




# తొలిరోజు పది 'తెలుగు' పరీక్షా ప్రశాంతం

### మన్ననూర్‌లో పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





పదో తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్, మార్చి 14 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. 60 కేంద్రాలలో నిర్వహించిన పరీక్షల్లో 10651 మంది విద్యార్థులకు గాను 10630 మంది పరీక్షలు రాశారు. 21 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, తొలిరోజు తెలుగు పరీక్షకు 98.80 హాజరు శాతం నమోదయిందని డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు. అదేవిధంగా ఇదివరకు పరీక్షల్లో తప్పిన ప్రైవేట్ విద్యా ర్థులు 5 మందికి గాను, నలుగురు విద్యార్థులు హాజరు కాగా ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. 60 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించారు. తొలి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిశాయని డిఇఓ రమేష్‌కుమార్ అన్నారు. శనివారం అమ్రా బాద్ మండలం మన్ననూరు సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. విద్యా ర్థులకు అందుతున్న సౌకర్యాలపై కలెక్టర్ ఆరాతీశారు. తాగు నీరు, వైద్య శిబిరాన్ని పరిశీలించి, సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. తొలిరోజు పరీక్షకుహాజరైన విద్యార్థుల హాజరు పై కలెక్టర్ ఆరా తీశారు. పరీక్షా కేంద్రంలో 208 విద్యార్థులకు గాను 207 మంది హాజరయ్యారని ఒక విద్యార్థి గైర్హాజరయ్యారని సిఎస్ కలెక్టరుకు తెలిపారు. విద్యార్థి నేటితొలి పరీక్షకు గైర్హాజర్ గల కారణాలను తెలుసుకోవాలని, సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు పరీక్షలకు గైర్హాజర్‌కాకుండా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిఎస్, డిఓలను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 34 పరీక్ష కేంద్రాలను అధికారులు తొలిరోజు తనిఖీలు చేసినట్లు డీఈవో తెలిపారు. డీఈవో రమేష్ కుమార్ పాలెం, నాగర్‌కర్నూల్‌లో రెండు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పరీక్ష ప్రక్రియను పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 34పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు డిఇఓ తెలిపారు. తొలిరోజు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని డిఈవో రమేష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

### ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు



మొదటిరోజు పరీక్షకు హాజరైన పదవ తరగతి విద్యార్థులు

**మక్తల్, మార్చి 14 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణ కేంద్రంలో శనివారం పదోతరగతి (ఎస్ఎస్సి) వార్షిక పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్లమధ్య ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షల మొదటి రోజున ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విద్యాశాఖఅధికారులు, పోలీస్ యంత్రాంగం సమన్వయంతో వ్యవహరించారు. పట్టణంలోని ఆరు పరీక్షా కేంద్రాలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 290, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 280, గవర్నమెంట్ హైస్కూల్లో 240, బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో 195, శ్రీ చైతన్య హై స్కూల్‌లో 300, కృష్ణవేణి హైస్కూల్లో 237, మొత్తం 1542మంది విద్యార్థులు హాజరై తమ ప్రతిభను చాటుకున్నట్లు మండల విద్యాధికారి అమీరుద్దీన్ తెలిపారు. ఉదయం నుండే విద్యార్థులు తమతమ కేంద్రాలకు చేరుకోగా, అధికారులు నిబంధనల ప్రకారం వారిని లోపలికి అనుమతించారు. పరీక్షా కేంద్రాలవద్ద పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. అక్రమాలకు తావులేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించారు. మొదటి రోజు పరీక్ష విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో ముగియడంతో అటు అధికారులు, ఇటు తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# క్వారీకి అనుమతిలిస్తే.. ఆలయానికి ముప్పు

- విశ్వహిందూ పరిషత్ నాయకులు
- విహెచ్‌పి ఆధ్వర్యంలో నిరసన దీక్ష



నిరసన దీక్షలో పాల్గొన్న హిందూ సంఘాల నేతలు

**చిన్న చింతకుంట, మార్చి 14 ప్రభాతవార్త:** శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ సమీపంలో గల తిప్పలగుట్ట వద్ద క్వారీ కి అనుమతులు ఇస్తే స్వామివారిఆలయానికి ముప్పు ఏర్పడుతుందని విశ్వ హిందూ పరిషత్ నాయకులు నాగరాజు,రాచాల జనార్ధన్ తెలిపారు. శనివారం శ్రీకురుమూర్తి స్వామి కొండ దిగువ ప్రాంగణంలో క్వారీ అనుమతులను ఇవ్వరాదని , శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ విశిష్టతను కాపాడాలని విశ్వహిందూ పరిషత్ శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన దీక్ష ను చేపట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎన్నో యుగాల చరిత్రకలిగిన తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడి ప్రతి రూపంగా కొలవబడుతున్న శ్రీకురుమూర్తి స్వామి ఆలయ సమీపంలో గల గుట్టల మధ్య క్వారీ ఏర్పాటు చేయడం దారుణం అన్నారు. ఏడుకొండలులో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి ఈ క్వారీ అనుమతులు ఇస్తే ఆరుకొండలు మిగులుతాయన్నారు. స్వామివారి ఆలయ భద్రతకు ముప్పు పొంచి ఉందని స్వామి వారితో చెలగాటమాడితే తిప్పలు తప్పవని వారి హెచ్చరించారు .గతంలో క్వారీలో బ్లాస్టింగ్‌ల వల్ల సమీపంలోని గ్రామాలలో తమ ఇల్లు పగుళ్ల ఏర్పడడం, వ్యవసాయ పొలాల్లో బోర్లు కృంగిపోయి రైతన్నలు తీవ్రంగా నష్టపోయారని, అలాంటి పరిస్థితి రాకుండా ప్రస్తుత ప్రజాప్రతినిధులుక్వారీ అనుమతులను రాకుండా చూడాలన్నారు. పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలవబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి ఆలయం బ్లాస్టింగ్‌ల వల్ల అదురుతుందని ఆలయ అర్చకులు అప్పటి పరిస్థితులను గుర్తు చేసినట్లు వక్తలు తెలిపారు. క్వారీ అనుమతులు ఇస్తేపెద్ద ఎత్తున హిందూ సంఘాలతో ఆందోళనలు చేపడతామని వక్తలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ నాయకులు హనుమంతు, సుదర్శన్, శివయ్య, పరిరక్షణ సమితి నేతలు కురువ రమేష్, బాల్ రాం, శ్రీధర్ నాయకులు నంబిరాజు, అడ్వకేట్ నారాయణ గౌడ్ ,హర్షవర్ధన్ రెడ్డి, కోట రాము, మేర్వ రాజు, సంతోష్ రెడ్డి, ఆయా గ్రామాల నుంచి పెద్ద ఎత్తున హిందువులు పాల్గొన్నారు.

**ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి వివరణ...**

తిప్పలగుట్ట వద్ద క్వారీలో బ్లాస్టింగ్ చేయడం వల్ల స్వామివారి ఆలయం అదిరే ప్రమాదం ఉందని,క్వారీ ఏర్పాటు వల్ల స్వామి వారి ఆలయానికి ముప్పు ఉందని విహెచ్‌పి నేతలు తమకు వినతి పత్రం అందజేశారని ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇతిహాసాలలో కూడా తిప్పలగుట్ట స్వామివారి ఏడు గుట్టలలో ఉందని, దేవాదాయ శాఖలో మాత్రం తిప్పలగుట్ట వేరే ప్రాంతంగా ఉందని ఆయన తెలిపారు.క్వారీ వల్ల ఆలయానికి జరిగే నష్టాలను ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆలయ ఈవో తెలిపారు.

# సంసద్ కేల్ మహోత్సవ్‌లో గ్రామీణ యువత భాగస్వామ్యం కావాలి

### -బీజేపీ దేవరకద్ర నియోజకవర్గం ఇంఛార్జ్ కొండా ప్రశాంత్‌రెడ్డి



సంసద్ కేల్ మహోత్సవ్ పోస్టర్లను విడుదల చేస్తున్న బీజేపీ నాయకులు

**భూత్పూర్,మార్చి 14,ప్రభాతవార్త :** గ్రామీణ యువతను క్రీడల్లో రాణింపజేసేందుకు దేశప్రధాని నరేంద్రమోదీ నూతనంగా ప్రవేశపెట్టిన సంసద్ కేల్ మహోత్సవంలో పాలు పంచుకోవాలని బీజేపీ దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జీ కొండా ప్రశాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంసద్ కేల్ ఉత్సవ్ గోడపత్రికను విడుదల చేశారు. అనంతరం కొండా ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 25నుంచి వచ్చే నెల 24వరకు ఈ క్రీడలు నిర్వహిస్తారని, కబడ్డి, కోకో, వాలీబాల్,క్రికెట్ వంటి నాలుగు ఆటల్లో గ్రామీణ యువతను ప్రోత్సాహించి తద్వారా మండల,తాలుకా,జిల్లా,పార్లమెంటరీ నియోజకవర్గం స్థాయి వరకు ఈ క్రీడలు వివిధ దశల్లో నిర్వహిస్తారని పేర్కొన్నారు.యువత ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గూటం శ్రీను,పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గాల్‌రెడ్డి,జిల్లా బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండి ఫారూక్‌తో పాటు పార్టీ నాయకులు సిగురం మహేష్, మల్లిఖార్జున్‌రెడ్డి, మాధవరెడ్డి, నరేష్‌చారి,రాము తదితరులు పాల్గొన్నారు.

## తాత మృతి..

### పదో తరగతి పరీక్షకు హాజరైన విద్యార్థి



పరీక్షకు హాజరైన విద్యార్థి అరవింద్

**నారాయణ పేట, మార్చి 14 ప్రభాతవార్త:** నారాయణపేట మండలంలోని జలాల్‌పూర్ గ్రామానికి చెందిన అరవింద్ పట్టణంలోని శ్రీహంసవాహిని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. శనివారం ప్రారంభమైన పదో తరగతి పరీక్షలకు అతను సిద్ధమయ్యాడు అయితే తెల్లవారుజామున ఇంట్లో అనారోగ్యంతో బాధపడుతున్న అతని తాత భీంశప్ప (70) గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషాద సంఘ టనతో కుటుంబ సభ్యులు దుఃఖంలో మునిగిపోయారు. అయినా కూడా ధైర్యం కోల్పోకుండాఅరవింద్‌పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో తెలుగు పరీక్షకు హాజరయ్యాడు.ఎంతో బాధలోనే పరీక్షను పూర్తి చేశాడు. అనంతరం మధ్యాహ్నాంతన తాత అంత్యక్రియలకు వెళ్లాడు. మృతుడు భీంశప్ప గతంలో ఆగ్రామంలో కావలికారుగా పనిచేసి నట్లు గ్రామస్తులు తెలిపారు. కుటుంబంలో విషాదం నెలకొన్నప్ప టికీ పరీక్షకు హాజరైన అరవింద్ ధైర్యాన్ని పలువురు అభినందిస్తున్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీల ఎన్నిక

**వీపనగండ్ల మార్చి14, ప్రభాతవార్త; వీపనగండ్ల** చిన్నంబావి కాంగ్రెస్ పార్టీ మండల కమిటీలను ఆదివారం నాడు ఎన్నుకోనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. అయితే ఈ కమిటీలు గతంలో వేయడం జరిగిందని మళ్లీ ఇప్పటివరకు నూతనంగా కమిటీలు వేయలేదని ఆస్థానంలో నూతన కమిటీలను ఎన్నుకోవడం కోసం చిన్నంబావి మండలం పెద్ద దగడ గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు.

## ఘనంగా జ్ఞాన సరస్వతి దేవి ప్రతిష్ట



అచ్చంపేటలో ట్రాన్స్‌కో డైరెక్టర్ చిలుక మారి చక్రపాణి కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న పద్మశాలి సోదరులు

**ఉప్పునుంతల, మార్చి 14 ప్రభాతవార్త :** అచ్చంపేట పట్టణంలో శనివారం ఘనంగా జ్ఞాన సరస్వతి దేవి, ఉపలాయల ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్ కో డైరెక్టర్ చిలుక మారి చక్రపాణి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పట్ల ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా పద్మశాలి నాయకులు వారినిఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్, శివాలయ కమిటీ అధ్యక్షులు వనం పర్వతాలు, మహిళ సంఘం అధ్యక్షులు దాసపత్రి శకుంతల, వనం గీత, గుర్రం హైమావతి, పులిజాల శ్రీనివాసులు, గంజి రమేష్, పులిజాల భానుప్రసాద్, మాకం మహేష్, రంగ రాజ్ కుమార్, మాకం సైదులు, ఎల్లికంటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ ఎస్ఐ వెంకటేష్‌గౌడ్‌కు సన్మానం



**ధన్వాడ, మార్చి14 ప్రభాతవార్త:** ధన్వాడ మండలం పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ వెంకటేష్ గౌడ్‌ను చీకర్ల గడ్డ తండా గ్రామ సర్పంచ్ మెగావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మెగావత్ శంకర్ నాయక్, గ్రామ పెద్దలు కలిసి ఎస్ఐ వెంకటేష్ గౌడ్‌ను శాలువా కప్పి సన్మానించారు. గ్రామంలో శాంతిభద్రతలు కాపాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.ఎస్ఐ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు చూపిన ఈ గౌరవానికి కృతజ్ఞతలు తెలిపారు. ధన్వాడ మండలంలో శాంతి భద్రతలు పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

**దేవరకద్ర, మార్చి 14 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షల మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయి. శనివారం నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం అయినట్లు ఎంఈఓ మంజులత తెలిపారు. డిపార్టుమెంట్ ఆఫీసర్లు అడిషనల్ డిపార్టుమెంట్ ఆఫీసర్లు ఫ్లయింగ్ స్క్వాడ్‌లతో పాటు సిట్టింగ్ స్క్వాడ్ పరీక్షా కేంద్రాల్లో తనిఖీ చేయనున్నారు. విద్యార్థుల కోసం కేంద్రాల్లో నీరువిద్యుత్ సౌకర్యాలను ఏర్పాటు చేశారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పరీక్షలు మొదటి రోజు కావడంతో విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పరీక్షకేంద్రానికి చేరుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బోర్డుపై విద్యార్థులు తమ హాల్ టికెట్ నెంబర్‌తో వారికి కేటాయించిన ఎగ్జామ్ హాల్ వివరాలు తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని ఆమె చెప్పారు.పరీక్ష కేంద్రం దగ్గర విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎస్సై నాగన్న తెలిపారు.

# బీమా 16వ ప్యాకేజీ కాలువను పరిశీలించిన మంత్రి

- కాలువ తెగి ఏడు సంవత్సరాలు అవుతున్న సంబంధిత కాంట్రాక్టర్ పనులు ఎందుకు చేయలేదు?
- పూర్తి వివరాలు అందచేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



తెగిపోయిన బీమా కాల్వను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**వీపనగండ్ల మార్చి 14, ప్రభాతవార్త:** మండలంలోని నాగర్ల బండ తండా సమీపంలోని బీమా 16వ ప్యాకేజీ 62వ కిలోమీటర్ దగ్గర కాలువ తెగిపోయి ఏడు సంవత్సరాలు గడిచినా సంబంధిత కాంట్రాక్టర్ ఎందుకు పని పూర్తి చేయలేదని అధికారులతో ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను నిలదీశారు. శనివారం నాడు ఆయన అకస్మాత్తుగా నాగర్ల బండ తండా సమీపంలో ఉన్న బీమా కాల్వను వాగుపై సమీపంలో ఉన్న బ్రిడ్జిని ఆయన బీమా అధికారులతో పరిశీలించారు. ఆ కాలువ ద్వారా దాదాపు 6వేల ఎకరాలకు సాగునీరు అందడం జరుగుతుందని అధికారులు ఆయనకు తెలిపారు. ఇది శ్రీరంగాపూర్ నుండి రామాపురం వరకు ఈ కాల్వ ద్వారా దాదాపు 76 కిలోమీటర్లు 16,600 ఎకరాలకు సాగునీరు అందడం జరుగుతుందని బీమా అధికారులు ఆయనకు తెలియజేశారు. అయితే ఈ కాలువ 2019లో తెగిపోయినటువంటి విషయాన్ని రైతులతో అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలకు తెగిపోయి దాదాపు 100 మీటర్ల వరకు ఈ కాల్వ గండిపడి సాగునీరు అందడం లేదని రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దానితో అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈఈడిఈ మాట్లాడుతూ గత 2013 సంవత్సరం నుండి వరుసగా ఇప్పటివరకు ఈ కెనాల్ ద్వారా సాగునీరు అందుతున్నట్లు రికార్డులో సమాచారం ఉందని వారు మంత్రిదృష్టికి తెచ్చారు దీనితో ఆయన మాట్లాడుతూ దాదాపు ఏడు సంవత్సరాల నుండి సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడుతుంటే సంబంధిత కాంట్రాక్టర్కు మీరు పేమెంటు ఎంత చేశారు. ఆయన పని ఎందుకు చేస్తలేడు అనేఅంశాలను వారి దృష్టికి తెచ్చారు.ఈ విషయాన్ని కులంకషంగా మొత్తం 16వ ప్యాకేజీ ద్వారా సాగునీరు పూర్తిస్థాయిలో ఆయకట్టుకు అందించలేకపోవడం వల్లఅధికారులు మొత్తం సమాచారంతోనాకు హైదరాబాదు అసెంబ్లీకి తీసుకురావాలని ఆయన అధికారులను సూచించాడు. దాదాపు 6 వేల ఎకరాలకు సాగునీరు అందకుండా రైతులను ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదు అనే ఆయన అధికారులపై మండిపడుతూ సంబంధిత కాంట్రాక్టర్కు చెల్లించవలసిన డబ్బులు ఏమైనా ఆయన డిపాజిట్ చేసి ఉంటాడు కదా వాటి ద్వారా పనులు చేయాలని అధికారులను పురమాయించాడు.ఈ కాలువ మరమ్మతు చేయడానికి ఎంత అవుతుంది అని అధికారులను అడిగి తెలుసుకునగా దాదాపు మూడున్నర కోట్లు అవుతుందని వారు సమాధానం ఇచ్చారు. ఈ తెగిపోయిన కాలువ ఒకటే కాకుండా ఇంకా కొన్ని పనులు కూడా ఉన్నాయని అధికారులు ఆయనకు తెలియజేశారు కాంట్రాక్టర్ అగ్రిమెంట్ ప్రకారం ఆయన పనులు పూర్తి చేయవలసి ఉంటుందని అప్పుడే ఆయనకు పేమెంటు ఇవ్వాలని లేనియెడల ఆయనకున్న డిపాజిట్ డబ్బులను ఈ పనులు చేయడానికి ఉపయోగించాలని అధికారులకు సూచించాడు ఈయన వెంట బీమా అధికారులు ఎస్సీ ఈఈ డీఈ ఏఈ లతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నారాయణరెడ్డి,నాగర్లబండ తండా సర్పంచ్ గోపాల్‌నాయక్, తూముకుంట సర్పంచ్ పల్సరాముడు, ఉపసర్పంచ్ రాంబాబు, సంగినేనిపల్లి కాంగ్రెస్ నాయకులు చిన్నారెడ్డి, ధనుంజయ కొండూరు సర్పంచ్ ధర్మతేజ,మాజీసర్పంచ్ నల్లపోతుల గోపాల్ పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి సారా పై మాట్లాడడం సిగ్గుచేటు

### జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య

**జడ్చర్ల, మార్చి 14 ప్రభాతవార్త:** స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మొన్న ఇప్పపువ్వు సారా బట్టిలు పెట్టి లంబాడి సోదరులు కోటీశ్వర్లు అవుతారని, సారా దుకాణాలు ఓపెన్ చేయాలనీ మాట్లాడి తీవ్ర విమర్శలకు దారితీసిన మర్చిపోకముందేరాష్ట్ర ఎక్సైజ్ శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు సారా విషయంపై అసెంబ్లీలో చర్చిస్తాం అంటూ మాట్లాడటం సిగ్గుచేటని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య తీవ్రంగా విమర్శించారు. జడ్చర్లలో నూతన మునిసిపల్ భవనం ప్రారంభోత్సవం అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సారా తయారీ విషయంలో ఎస్టీలకు మేలు జరుగుతుందని, కోటీశ్వరులు కావచ్చు సారా తాగిన మనిషి 110 ఏండ్లు జీవించవచ్చుఅని మాట్లాడం జరిగిందని,ఆ విషయం పై మేధావులతో క్షుణ్ణంగా పరిశీలిన చేస్తాం..నిష్ణాతులతో అధ్యనం చేస్తాం.. అని మాట్లాడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. దళితవర్గాలు సారా తయారీతో చదువుకు దూరమై మళ్ళీ అడవుల్లో భయభ్రాంతులతో జీవించాలని కోరుకుంటునట్లు తెలుస్తుందన్నారు.గతంలో సారాతాగి వేల మంది మరణించడం వారి కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులు భార్య పిల్లలు రోడ్డు పాలు కావడం గతంలో ఎన్నో సంఘటనలు చూసామన్నారు. గత కొద్ది కాలం నుంచి దళితులు సారా నుండి బయటపడ్డారని, మంత్రి జూపల్లి ఆ విషయాలను మర్చిపోయి సారా గురించి మళ్ళీ ప్రస్తావించడం సరైన పద్ధతి కాదన్నారు. మంత్రి ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

### పది పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డీఈవో

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 14 ప్రభాతవార్త:** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాగా జిల్లా కేంద్రంలో ఎంజి రోడ్డులో నున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్ష రాస్తున్న విద్యార్థులకు బెస్ట్ విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన కనీససౌకర్యాలైన తాగునీరు, ప్రథమ చికిత్స మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మూత్ర శాలలు,మరుగుదొడ్లు,తరగతి గదుల్లో వెంటిలేషన్ తదితర ఏర్పాట్లు ఉండాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న పొరపాట్లకు అవకాశం లేకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. తొలుత వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ప్రశ్నాపత్రం డిస్ట్రిబ్యూషన్ తనిఖీ చేసి సూచనలు చేశారు.అదనపు కలెక్టర్ వెంట డి.ఈ.ఓ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

## గ్రామాభివృద్ధి కోసం ఎప్పుడు అందుబాటులో ఉంటా : సర్పంచ్

**దేవరకద్ర, మార్చి 14 ప్రభాతవార్త:** గ్రామంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తానని వెంకటాయపల్లి గ్రామ సర్పంచ్ రామాంజనేయులు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఎప్పుడు అందుబాటులో ఉంటానని, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం, ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని పేర్కొన్నారు. త్రాగునీరు, రోడ్లు, పారిశుద్ధం, డ్రైనేజ్, వంటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం వెంకటాయపల్లి గ్రామంలో అంగన్‌వాడి కేంద్రాలను శనివారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేసిన సర్పంచ్ రామాంజనేయులు,పంచాయతీ సెక్రెటరీ శివ.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో మొత్తం ఎంతమంది ఉన్నారు. రోజుఎంత మందివస్తున్నారుఅని హాజరు పట్టికను తనిఖీ చేశారు.అంగన్‌వాడి విద్యార్థులతో పాటు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అందాల్సిన పౌష్టికారం వివరాలను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా నర్సరీ మరియు చెత్త డంపింగ్ యార్డ్‌ను కూడా సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ రామాంజనేయులు అన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**మహబూబ్‌నగర్, మార్చి14 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో జనసేన పార్టీ మహబూబ్‌నగర్ ఇంఛార్జ్ ముమ్మాటి ప్రేమ కుమార్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ సీనియర్ నాయకులు యువజన విభాగం పిఆర్ రాఘవేందర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు పిఆర్ రాఘవేందర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఆర్ రాఘవేందర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలను సిద్ధాంతాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా అలాగే పవన్ కళ్యాణ్ అభిమాని అంటే ఆ అభిమానికి కూడా పార్టీ తరఫున అండ దండ ఉండాలన్న ఉద్దేశంతో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనసేన ఉద్యమ సభ్యత్వాలను నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ లో ప్రతి సంవత్సరం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే మహబూబ్‌నగర్ జిల్లాలో సభ్యత్వల నమోదు కార్యక్రమం పెద్ద ఎత్తుననిర్వహించడం జరిగిందనిసంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీర మహిళా విభాగం శ్రీవల్లి, విద్యార్థి విభాగం భరద్వాజ్, ఎద్దుల శ్రీనివాసులు,ముత్యాల గౌరవ్,సాయిజయంత్,దినేష్,కన్నా, జనసేన అభ్యర్థులు బాలరాజ్, రవీందర్, కనక దుర్గ, రవి, నరేష్, రామరాజు, రాంబాబు ,రాజు నాయక్,శివ,మహేష్,గణేష్,సాయి,చరణ్ జనసైనికులు,వీర మహిళలకి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

## భూత్పూర్ ఫ్లైఓవర్‌పై రోడ్డు ప్రమాదం

**భూత్పూర్,మార్చి 14,ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి-44 ఫ్లైఓవర్‌పై ముందు వెళ్తున్న లారీని వెనకవైపు నుంచి వస్తున్న వ్యాన్ ఢీకొట్టడడంతో వ్యాన్‌లో ప్రయాణిస్తున్న నరేందర్,ఆనంద్ అనబడే ఇద్దరు వ్యక్తులు గాయ పడగా,వీరిని చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

## విశ్వమానవ మనుగడకు కారల్ మార్క్స్ సిద్ధాంతమే సరైన మార్గం

**గద్వాల మార్చి14, ప్రభాతవార్త :** కార్ల్ మార్క్స్ 143 వర్ధంతి సందర్భంగా శనివారం గద్వాల పట్టణంలోని సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయం లో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు మాట్లాడుతూ కారల్ మార్క్స్ జర్మన్ శాస్త్రవేత్త, తత్వవేత్త, ఆర్థిక వేత్త, సోషలిస్టు విప్లవకారుడు అని, ఈయన మే 5,1818 సంవత్సరంలో ట్రయల్ లోని చిన్న కుటుంబంలో జన్మించాడని,ఆ తర్వాత రాజకీయ తత్వశాస్త్రం చదువుకున్నాడని,యుక్త వయసులో మార్క్స్ ఏ దేశపు పౌరసత్వం లేని సమయంలో లండన్ లో జీవితం గడిపాడని తెలిపారు. అలాగే లండన్ లోని మరో జర్మన్ తత్వవేత్త అయిన ఫ్రెడరిక్ ఎంగెల్స్ తో కలిసి అనేక పుస్తకాలు ప్రచురించాడని,అందులో కమ్యూనిస్ట్ మేనిఫెస్టో ముఖ్యమైనదని అన్నారు. పెట్టుబడిదారి వ్యవస్థ నాశనంకావాలని కార్ల్ మార్క్స్ దాస్ క్యాపిటల్ అనే గ్రంథం రచించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పేరు కృష్ణ, ఏఐఎస్ ఎఫ్‌జిల్లా కార్యదర్శి ప్రవీణ్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు నారాయణ,రంగస్వామి,శేషన్న ,తిరుమలేశ్‌తదితర నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన డిసీసీ అధ్యక్షులు

**గద్వాల మార్చి 14, ప్రభాతవార్త :** గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడు సాయి సాకేత్ రెడ్డి వివాహానికి విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డికి జోగులాంబ గద్వాల జిల్లా డిసీసీ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంట ఉన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ ,వాకిటి శ్రీహరి,జూపల్లి కృష్ణరావ్ ,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి లకు హెలిప్యాడ్ వద్ద శాలువా కప్పి స్వాగతం పలికారు .అనంతరం రాజీవ్ రెడ్డీ ముఖ్యమంత్రి, మంత్రులతో కలిసి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కుమారుడు సాయి సాకేత్‌రెడ్డి, ఐశ్వర్యరెడ్డిల వివాహానికి హాజరయ్యి వధూవరులను ఆశీర్వదించారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**వనపర్తి ప్రతినిధి, మార్చి 14 ప్రభాతవార్త :** ముస్లింలందరూ రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల్ల చిన్నారెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఇఫ్తార్‌లో పాల్గొని రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపి, పలువురికి రంజాన్ తోఫా అందజేశారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఐక్యత పెంపొందించే పండుగగా రంజాన్ ప్రత్యేక స్థానం కలిగి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందేలా కృషి కొనసాగుతోందని తెలిపారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ ఉపవాసం



ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మెగారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి,రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల్ల చిన్నారెడ్డి

ద్వారా ఆత్మ నియంత్రణతో పాటు పేదల పట్ల సానుభూతి పెంపొందుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవం, సహకారంతో సమాజ అభివృద్ధికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ పండుగ శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. మైనారిటీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్పర్సన్ మాధవి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ముస్లిం మత పెద్దలు అఫ్జాలుద్దీన్, రహీం, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మెగారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల్ల చిన్నారెడ్డి

# ప్రతి ఇంటికి సౌర సోలార్ సౌకర్యం

### • అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

**ఉప్పునుంతల, మార్చి 14 ప్రభాతవార్త:** నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సౌర విద్యుత్ సౌకర్యం కల్పించడమే తమ లక్ష్యమని టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శనివారం బల్మూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకంలో భాగంగా ప్రతి ఇంటిపై సోలార్ సౌర విద్యుత్తు సౌకర్యం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి 3 కిలో వాట్ల రూఫ్‌టాప్ ప్యానెళ్ల సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గృహ అవసరాల కోసం కరెంటు వినియోగించు కోవడమే కాకుండా మిగిలి విద్యుత్తును గ్రిడ్ కు సరఫరా చేస్తూ గ్రామస్తులు ఆదాయాన్ని పొందుతారని అన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మాచవరం గ్రామం మొట్టమొదటిసారి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించగా,రెండో గ్రామమైన సిఎం స్వగ్రామమైన కొండారెడ్డి పల్లి గ్రామంలో ప్రారంభించి విజయవంతంగా కొనసాగుతుండగా, మూడో గ్రామమైనబల్మూర్ మండలంకొండారెడ్డిపల్లి గ్రామంలో ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సౌర విద్యుత్తు సౌకర్యం కల్పించడమే తమ లక్ష్యమని అన్నారు. ఇది పర్యావరణ హితమైన గ్రామం కావడంతో పాటు ఆదర్శవంతమైన సౌర గ్రామంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి,గ్రామ సర్పంచ్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాంప్రసాద్ గౌడ్, శ్రీనివాస్, మైసన్న, ఐకెపి ఎపిఎం సైదులు పాల్గొన్నారు.



కొండారెడ్డిపల్లిలో సౌర విద్యుత్ సౌకర్యానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

# సిలిండర్లను బ్లాక్‌లో విక్రయిస్తే కఠిన చర్యలు

### • గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**గద్వాల మార్చి 14,ప్రభాతవార్త:** జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళన చెందవద్దని, సిలిండర్లను ఎవరైనా బ్లాక్ లో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో గ్యాస్ సరఫరాపై పోలీసు, సివిల్ సప్లై, తదితర శాఖల అధికారులతో, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్లకు సంబంధించి జిల్లాలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళు, గురుకులాలు, పాఠశాలలకు గ్యాస్ సరఫరాలో సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్లో అవసరమయ్యే గ్యాస్ కు సంబంధించి వైద్యాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలన్నారు. జిల్లాలో ఎవరైనా గ్యాస్ సిలిండర్లను కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. పోలీసులు, రవాణా శాఖ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర పౌరసరఫరాలు,



సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో గ్యాస్ సరఫరా పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కన్వీనర్ గా 11 మంది అధికారులతో కలిసి డిస్టిక్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 11గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయని, గృహ సంబంధ వినియోగదారులకుసరిపోయే సిలిండర్లు ప్రస్తుతం నిలువ ఉన్నాయన్నారు.డొమెస్టిక్ గ్యాస్ సిలిం డర్లను కమర్షియల్‌గా వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పౌరసరఫరాలఅధికారులు తనిఖీలు నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటారని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీవో శ్రీనివాసరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా, పలు గ్యాస్ ఏజెన్సీల డిస్ట్రిబ్యూటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి : జిల్లా కలెక్టర్

**గద్వాల మార్చి 14, ప్రభాతవార్త :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఏ రంగంలోనైనా రాణించాలంటే విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గురుకుల విద్యా సంస్థల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఇంటి వద్ద కన్నా గురుకులాల్లోనే మంచి ఆహారాన్ని అందించడం జరుగుతుందని, విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం పదవ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్నందున విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి పరీక్షకు నాలుగైదు రోజులు గ్యాప్ ఉండడంతో విద్యార్థులు బాగా చదివి ఎక్కువమంది 500 కు పైగా మార్కులు సాధించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి ప్రార్థనలు చేసి, ఇఫ్తార్ విందులో పాటు విద్యార్థులతో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి నుషిత, మైనారిటీ సంఘ నేత అతికూరు రెహమాన్, ప్రిన్సిపల్ భవాని, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం కమనీయం

(మొదటి పేజీ తరువాయి)



సీఎం ఆశీర్వాదం తీసుకున్నారు. ముఖ్యమంత్రి రాకతో వివాహానికి వచ్చిన అశేషజనం సందడి చేయగా సీఎం రేవంత్ రెడ్డి వారికి అభివాదం చేస్తూ నమస్కరించారు. అనంతరం కల్యాణ వేదిక పక్కన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టెంట్ హౌస్‌లో సీఎంతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పెళ్లి విందు ఆరగించారు. భోజనం అనంతరం తిరిగి హెలిపాడ్ వద్దకు చేరుకున్న సీఎంకు పలువురు ప్రజాప్రతినిధులు,అధికారులు వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మత్స్య, పశుసంవర్ధక, క్రీడలశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యుడు మల్లు రవి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు ప్రజా ప్రతినిధులు, జోగులాంబ జోన్ డిఐజి ఎల్. ఎస్. చౌహన్, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పి శ్రీనివాసరావు, ఇతర అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



వధువరులతో సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొంగులేటి, జూపల్లి, వాకిటి, ఎమ్మెల్యేలు

## ఎమ్మెల్యే తనయుని వివాహానికి హాజరైన రాష్ట్ర ప్రముఖులు, తాజా , మాజీ ప్రజాప్రతినిధులు..

గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తనయుడు సాయి సాకేత్ రెడ్డి, ఐశ్వర్యల వివాహ మహోత్సవానికి రాష్ట్ర ప్రముఖులు, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు హాజరై వదువరులను ఆశీర్వదించారు.ఈ వివాహ మహోత్సవానికి హాజరైన వారిలో ఎంపిమల్లు రవి,మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాసగౌడ్,నాగం జనార్ధన్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ఏపి జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి, అల్లంపూర్ ఎమ్మెల్యే విజేయుడు,దేవరకద్ర మాజీఎమ్మెల్యే ఆలా వెంకటేశ్వరరెడ్డి, గద్వాల బిఆర్ ఎస్ ఇంచార్జ్ బాసు హన్మంత్ నాయుడు, కౌన్సిలర్లు, నియోజకవర్గం ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద మొత్తంలో హాజరై వదువరులను ఆశీర్వదించి అభినందనలు తెలిపారు.



## రెండు రోజులు..63 కేసులు

(మొదటి పేజీ తరువాయి)

ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో గ్యాస్ కు నిలువలు సరిపడా ఉన్నాయని పేర్కొన్నారు. యధావిధిగా సరఫరా జరుగుతూనే ఉందని తెలిపారు.

**విద్యాలయాలు, కార్యాలయాలకు నో టెన్షన్..**

ప్రభుత్వ మార్గదర్శకాల ననుసరించిగ్యాస్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేసేలా డిస్ట్రిబ్యూటర్ లు సరఫరా చేయాలని అధికార యంత్రాంగం ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళు గురుకులాలు, ఆసుపత్రులు,అంగన్వాడి లు,పాఠశాలలు, గ్యాస్ సరఫరాలో సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించింది.సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించి సమీక్షి ంచాలని,గ్యాస్ అవసరం ననుసరించి బుకింగ్ చేసుకోవాలని సూచించారు. పోలీస్,పౌర సరఫరాల శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన టీమ్‌లు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బ్లాక్ విక్రయించకుండా,గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్ లను కమర్షియల్ గా వినియోగించకుండా తనిఖీ లు చేపట్టి కేసులు నమోదుచేయాలనిసూచించారు.జిల్లా ఎస్‌పి.డి.జానకి మాట్లాడుతూ పోలీస్ శాఖ ద్వారా తనిఖీ లు చేపట్టి 28 సిలిండర్ లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్,ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ జిల్లా నోడల్ అధికారి సూర్య కిరణ్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



రాష్ట్ర గవర్నర్‌కు నల్లమల్ల పెద్దపులి ఛాయాచిత్రం జ్ఞాపికగా అందజేస్తున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

## చెంచుల ఆర్థిక పరిస్థితులపై రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆరా

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్‌కు సమగ్ర సమాచారం అందించారు. నల్లమల్ల అడవుల్లోని వన్య ప్రాణులు, అడవుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు, జీవ వైవిధ్య పరిరక్షణ కార్యక్రమాలు, అటవీ ప్రాంతాల్లో ఎకో టూరిజం అభివృద్ధి ప్రణాళికలపై కూడా జిల్లాఅటవీ శాఖ అధికారులు గవర్నర్‌కు వివరించారు.అదే విధంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులు,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక వివ రాలను జిల్లా కలెక్టర్ గవర్నర్‌కు తెలియజేశారు. ఈ సందర్భంగా నల్లమల్ల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అడవుల్లో సంచరిస్తున్న పెద్దపులి ఛాయా చిత్రాం రూపొందించిన ప్రత్యేక జ్ఞాపికను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు అందజేశారు.నల్లమల్ల అరణ్యప్రాంతంలోని సహజసౌందర్యం, వన్యప్రాణి సంపదను ప్రతిబింబించేలా ఈ ఛాయాచిత్రం ఉండటంతో గవర్నర్ ప్రత్యేకంగా కలెక్టర్‌ను అభినందించారు.కార్యక్రమంలో ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అచ్చంపేట ఆర్డీవో యాదగిరి,తహసీల్దార్, అధికారులు పాల్గొన్నారు.

## కోతుల బెడదతో కొండముచ్చు వేషం

(మొదటి పేజీ తరువాయి)

కూరగాయాలు, వండిన వంటలను ఎత్తుక పోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని శాశ్వత పరిష్కర మార్గం చూపాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ముమ్మరంగా శానిటేషన్

(మొదటి పేజీ తరువాయి)

**సి.సి.కుంట మండలంలో** 18 గ్రామపంచాయతీలు ఉండగా, వాటిలో 18 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించి చేపట్టారు. గ్రామాల్లో 460 వీధి కుక్కలనుగుర్తించారు. దేవరకద్ర మండలంలో 18 గ్రామపంచాయతీలు ఉండగా, అన్ని గ్రామపంచాయతీలలో డ్రై డే పాటించారు. మండలంలో 18 నర్సరీలు వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 468 వీధి కుక్కలను గుర్తించారు.కార్యక్రమంలో భాగంగా గుడిబండ గ్రామ పంచా యతీలోనర్సరీ పనులుమరియు నీరుపారుదల కార్యక్రమాలు నిర్వహించారు.

గండీడ్‌మండలంలో 27 గ్రామపంచాయతీలలో 27 నర్సరీలు ఉండగా, వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 680 వీధి కుక్కలను గుర్తించారు.హన్వాడ మండలంలో 35 గ్రామపంచాయతీలు ఉండగా, అన్ని గ్రామ పంచాయతీలలో డ్రడే పాటించారు. మండలంలో 35 నర్సరీలుఉండ గా వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 552 వీధి కుక్కలను గుర్తించారు. అందులో 21 కుక్కలకు టీకాలు ఇచ్చి స్టెరిలైజేషన్ కార్యక్రమాలు నిర్వహించలేదు. జడ్చర్ల మండలంలో 45 గ్రామపంచాయతీలు ఉండగా, అన్ని గ్రామ పంచాయతీలలో డ్రై డే పాటించారు. మండలంలో 45 నర్సరీలు ఉండగా వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 1,998 వీధి కుక్కలను గుర్తించారు. కోయిల్‌కొండ మండలంలో 44 గ్రామపంచాయతీలకు గాను 44 నర్స రీలు ఉండగా, వాటిలో 30 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 389 వీధి కుక్కలను గుర్తించారు.కౌకుంట్ల మండలంలో 12 గ్రామపంచాయతీలలో 12 నర్సరీలు ఉండగా వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 160 వీధి కుక్కలను గుర్తించారు. మహబూబ్ నగర్ మండలంలో 24 గ్రామపంచాయతీలలో 24 నర్సరీలు ఉండగా వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 550 వీధి కుక్కలను గుర్తించారు. మిడ్జిల్ మండలంలో 24 గ్రామపంచాయతీలు 24 నర్సరీలు ఉండగా వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 497వీధికుక్కలను గుర్తించారు.మొహమ్మదాబాద్ మండలంలో 22 గ్రామ పంచాయతీలలో 22 నర్సరీలు వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 320 వీధి కుక్కలను గుర్తించారు. ముసాపేట్ మండలంలో 15 గ్రామపంచాయతీలలో 15 నర్సరీలు ఉండగా వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 68 వీధి కుక్కలను గుర్తించారు. నవాబ్‌పేట్ మండలంలో 42 గ్రామపంచాయతీలు ఉండగా వాటిలో 42 నర్సరీలు ఉన్నాయి. అన్ని నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు.గ్రామాల్లో 711 వీధి కుక్కలను గుర్తించారు.రాజాపూర్ మండలంలో 24 గ్రామపంచాయతీలలో 24 నర్సరీలు ఉండగా, వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 711 వీధి కుక్కలను గుర్తించారు.

## సింగమ్మగూడలో నీటి సమస్యకు చెక్

**రాజాపూర్, మార్చి 14 ప్రభాతవార్త :** సింగమ్మగూడ తండా లో నీళ్ల సమస్య ఉందన్న తెలుసుకున్న సింగమ్మగూడ గ్రామపంచాయతీ సర్పంచ్,రాజాపూర్ మండల సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులు సభావత్ రాఘవేందర్ నాయక్ ,మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ దగ్గర కొత్తబోర్ వేయించడం జరిగింది.. ఇందులో భాగంగా మన ప్రియతమనేత జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి జనంపల్లి శశికళమ్మ, సింగమ్మగూడ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ జమున బుగ్య నాయక్,వార్డు సభ్యులు సభావత్ భోజ్య నాయక్ ,శంకర్ నాయక్, రాజాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సభావత్ గణేష్ నాయక్, రాజాపూర్ మండల యూత్ కాంగ్రెస్ జెనరల్ సెక్రటరీ సభావత్ శ్రీనివాసులు నాయక్, నారాయణ నాయక్, రాజాపూర్ మండల యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ పాత్లవత్ శివకుమార్ నాయక్ గారు,సింగమ్మగూడ గ్రామపంచాయతీ కారోబార్ సభావత్ రఘు నాయక్,గ్రామపెద్దలు దుర్గన్నా దేవ్య ,యువకులు ప్రజలు పాల్గొన్నారు.